ఆంధ్ర దేశానికి ధాన్యాగారమైన కృష్ణాడెల్టాలో బుడమేటి రిజర్వాయరు నిర్మాణం అవసరం

విజయవాడ, మే 8

బుడమేటి రిజర్వాయరు పథకం కృష్ణాజిల్లాకు ఎంత అత్యవసరమో వివరిస్తూ శాసనసభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు యీ క్రింది ప్రకటన చేశారు.

ఆంధ్ర దేశానికి ధాన్యాగారం కృష్ణాడెల్టా. యీ డెల్టాలో 12 లక్షల మాగాణిభూమి సాగవుతోంది. తరుగు ప్రాంతాలుగావున్న మన రాష్ట్రంలోని మిగతా జిల్లాలకు ఈ డెల్టా ఆహారం సరుకూర్చుతోంది. కాబట్టి యీ డెల్టా రక్షణకు మన రాష్ట్ర ప్రణాళికలలో ప్రథమ స్థానం యివ్వడం చాల అవసరం. న్యాయం.

ఏటేటావచ్చే ముంపువల్ల అపారనష్టాలు

కృష్ణాజిల్లాలోని విజయవాడ, గన్నవరం, గుడివాడ, కైకిలూరు తాలూకాలలోని పంటపొలాలు ప్రతి సంవత్సరం వరద ప్రమాదానికి గురిఅవుతూ వుంటాయి. ఈ నష్టం యింతింతని చెప్పడానికి వీలులేదు. ప్రభుత్వ అంచనాల ప్రకారమే దాదాపు 50వేల ఎకరాల భూమి ప్రతి సంవత్సరం బుడమేటి వరదకు గురిఅవుతున్నట్లు ప్రకటనలు తెలియజేస్తున్నాయి. ప్రతి సంవత్సరం 70 లక్షల రూపాయల జాతీయదాయం నష్టపడుతోందని పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు వారే వ్రాశారు.

ఈ బుడమేటి సమస్య యీనాటిది కాదు దాదాపు 60 సంవత్సరాలకు పైగా ఈ జిల్లా రైతాంగం ఈ సమస్యపై ఆందోళన చేస్తూనే వున్నది. 1936లో మొదటి కాంగ్రెసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖామాత్యులు యూఖూబ్ హుస్సేనుగారికి కృష్ణాజిల్లా రైతుసంఘ తరఫున వివరాలతో బుడమేటి సమస్యను గూర్చిన మెమొరాండం సమర్పించడం జరిగింది.

ప్రభుత్వం యీసమస్యానివారణకు అనేక స్కీములు వేసింది. కాలాంతరాలలోన - వద్దంటేవారు మనవాడు కాకపోవుటవలన - ఏ పథకం అమలు పరచబడనేలేదు. "బుడమేటి ముంపు చాల తీవ్ర సమస్య దీనిని ఏనాటికైనా మనం ఎదుర్కోక తప్పదు" అని ఒక ప్రముఖ యింజనీరు తన రిపోర్టులో ప్రభుత్వానికి 1948 లోనే తెలియపర్చాడు

ముంపు నివారణకు పథకాలు

బుడమేటి ముంపు నివారణకుగాను అనేక పథకాలు తయారు చేయబడినయి. 1948 లో కొన్ని నిర్ణయాలు చేయబడి, కేంద్ర ప్రభుత్వానికి పంపబడినాయి కూడా. నందిగామవద్ద 1కోటి 5 లక్షల రూపాయలఖర్చుతో బుడమేటికి ఒక రిజర్వాయరు నిర్మించాలని యీ పథకంలోని ముఖ్యాంశం. విజయవాడ నుంచి కొల్లేటిదాకా బుడమేటి వంపులు తొలగించడం, అక్కడక్కడా కట్టలు ఎత్తుచేసి బలపర్చడం వగైరా యీ పథకంలోని ఉపాంగాలు.

శ్రీ రంగారెడ్డిగారు పబ్లిక్ వర్క్సు శాఖామాత్యులుగా ఉండగా యీ పథకాల గూర్చి పునర్విచారణలు జరిగినై. అంతకుముందే పంపించిన రిజర్వాయరుస్కీముకు కేంద్రప్రభుత్వ ఆమోదం రావడం అవస్యం కావచ్చునియు, జిల్లాలో రైతాంగాన్ని తక్షణమే ముంపు నివారణనుంచి కొంతవరకైనా రక్షించవలసిగా వుండే బుడమేటి డైవర్షన్ వెంటనే పరిశీలించాలని ఆర్డర్లు వేశారు. ఈ పనులలను 1953 జూలైనాటికే పూర్తి చేయబడినా ఆంధ్రరాష్ట్ర నిర్మాణావకాశం దృష్ట్యా ఆనాడు వాయిదా పడిపోయింది.

కేంద్ర ప్రభుత్వ ఆమోదం

జిల్లా రైతుసంఘం, రైతుసంఘాల ఆందోళన ఫలితంగా ఆంధ్ర ప్రభుత్వం యీ స్కీములన్నిటిని ఆమోదించవలసిందిగా కేంద్రాన్ని కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం బుడమేటి రిజర్వాయరు, డైవర్షను పథకాన్ని వరద నివారణ స్కీముల క్రింద నిర్మాణానికి ఆమోదం యిచ్చి పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు చర్చలకవల తేనిగోయింది. ఇది చాల సంతోషించతగ్గ విషయం.

డైవర్షను పథకానికి 11-4-56 న కేంద్ర శంఖుస్థాపన జరిగింది. పని సాగుతోంది. రెండు సంవత్సరాలలో దీని నిర్మాణం పూర్తి అవుతుందనే నమ్మకమున్నది. అయితే డైవర్షను నిర్మాణం బుడమేటి వరదను పూర్తిగా నివారించగలదా అనే ప్రశ్న వున్నది. బుడమేటి ప్రవాహం విపరీతస్థాయిలో 23 వేల క్యూసెక్కులు (కృష్ణాబారు వద్ద) వుంటుంది. డైవర్షను కాలువ 7500 క్యూసెక్కుల నీటిని మరల్చగలుగుతుంది. అయితే బుడమేటి మొత్తం ప్రవాహంలో మూడవ వంతును మాత్రమే యీ డైవర్షను కృష్ణాలోకి మళ్ళించగలదు. కృష్ణానదిలోను బుడమేటిలోను ఒకేప్రాయం ఉధృతమైన వరద సంభవించితే - 1955 లో జరిగింది. ఈ డైవర్షను కాలువయొక్క ఉపయోగం శూన్యం కావచ్చు. ఆసమస్యను ప్రస్తుతానికి వదలివేద్దాం.

నిర్మాణానికి వ్యతిరేకంగా కొత్త వాదనలు

కాబట్టి యింజనీర్ల అంచనా ప్రకారమే మొత్తం వరదలో మూడవవంతు మాత్రమే డైవర్షను కాలువ ద్వారా కృష్ణాలోకి మళ్ళించగలం. ఆ మేరకు మాత్రమే మన్నవరం, గుడివాడ, కైకిలూరు తాలూకాలను వరద నుంచి కాపాడడానికి యీ స్కీము ఉపయోగపడగలదు. కొల్లేటి నీటి మట్టం యీ డైవర్షను పథకం వలన 14 అంగుళాలు మాత్రమే తగ్గుతుందనే విషయం మనందృష్టిలో వుంచుకోవాలి. వాస్తవిక పరిస్థితులు యిలా వుండగా శ్రీ గంజేరెడ్డిగారు యీ డైవర్షను పథకంద్వారా బుడమేటి నీటిని 7వంతులలో 5 వంతులు కృష్ణాలోకి మళ్ళించవచ్చునని యియు, మిగతా 2వాళ్లవిషయం ఆలోచించుతామని యు చెప్పడం చాల ఆశ్చర్యంగా వున్నది. మూడవవంతు నీరు లభ్యం కావాలేగాని, యీ డైవర్షను అంతకు మించి పని చేయదని మాకు స్పష్టంగా తెలుసును.

రిజర్వాయరు నిర్మాణానికి వ్యతిరేకంగా క్రొత్తగా ఒక వాదాన్ని లేవదీశారు. యీ రిజర్వాయరు ద్వారా 8500 ఎకరాలుమాత్రమే సాగు కావలసియు, దీనికొరకు 1 కోటి 5 లక్షలలో 1 కోటి 30 లక్షల రూపాయలు ఖర్చుచేసి రిజర్వాయరు నిర్మించడం శుద్ధదండుగమారి యనియు, వడ్డీ గిట్టుబాటుకాని ఇర్రిగేషను పథకమనియు వాపోస్తున్నారు. యీ వాదన అర్థరహితం.

మురుగు నివారణ పథకాలకు ప్రథమ స్థానం

బుడమేటి సమస్య పూర్తిగా ముంపు సమస్య. వేలఎకరాల బంగారు పంటను రక్షించుకునే సమస్య. ఏ డెల్టాలోనైనా మురుగు నివారణకు ప్రథమస్థానం యివ్వడం యింజనీరింగు డిపార్టుమెంటు మొదటి కర్తవ్యం. బుడమేటి స్కీములను యీ దృష్టితో నీతయారుచేశారు. వరదనివారణ పథకాలుగానే అమలుపర్చవలసి వుంటుంది. గిట్టుబాటు అవుతుందా లేదా, ఎంత వడ్డీవస్తుంది? అనే విషయాలు వరదనివారణ స్కీములకవర్తించవు. వరదనివారణ స్కీములను ఆమోదించడంలో వడ్డీరేటు గిట్టుబాటును దృష్టిలో పెట్టుకోవడం ప్రపంచంలో ఏదేశంలోను, ఏ రాష్ట్రంలోను లేదు.

పోనీ వాదనకుగాను యీ రిజర్వాయరుక్రింద సాగుకాగల భూమిని కూడా అంచనావేస్తే ఎకరాకడ పబ్లిక్ వర్క్సుడిపార్టుమెంటు వారి లెఖ్ఖల ప్రకారమే 9 వేల ఎకరాలకు పైగా క్రొత్త సాగు, యీనాడు వెయివులక్రిందవున్న సాగు 8500 ఎకరాలు అని తేలింది. యీ ఆయకట్టుకు నీరు సక్రమంగా లేక పంటలు పండటం లేదు. ఈ 8500 ఎకరాలకు గ్యారంటీగా నీటిసప్లయి ఏర్పడుతుంది. కాబట్టి ఎంత తక్కువగా అంచనావేసినా 13 వేల ఎకరాల సాగు యీ రిజర్వాయరువలన అవకాశం వుంటుంది.

రిజర్వాయరువల్ల కలిగే సత్ఫలితాలు

ప్రాంతాల రైతులు ప్రతినీటి బొట్టును సద్వినియోగంచేసితీరుతారు. రిజర్వాయరులోని నీటిని పూర్తిగా వినియోగించి, సాధ్యమైనంత ఎక్కువ ప్రాంతాల్ని మాగాణిగా మార్చడానికి, ఆధిక పంటలను పండించడానికి రైతులు సహకరిస్తారు. దీనికి కృష్ణాడెల్టాయే ఉదాహరణ. కృష్ణ ఆనకట్టవలన మొదట 6 లక్షల ఎకరాలకు మాత్రమే నీరుసప్లయి అవుతుందని ఉద్దేశించబడింది. రైతుల సహకారంతో యీనాడుయీఆనకట్టక్రింద 12లక్షల ఎకరాలు సాగవుతోంది.

బుడమేటి రిజర్వాయరుకు కూడా అట్టిమహదవకాశంలేకపోలేదు. రిజర్వాయరు నిర్మాణం జరగాలేగాని, నీటిపారదలకు ఏటవాలు ప్రాంతాలు ఈ నీటిని సద్వినియోగం చేయగల విలువైన పొలాలూ ఉన్నై.

చివరమాట. యీ ప్రాంతాలలోని రైతులు రిజర్వాయరు నిర్మాణపు ఖర్చులకుగాను విరాళాలు యివ్వడానికి ముందుకురాలేదని కూడ బాధ్యతగల వ్యక్తులే అంటున్నారు. అభివృద్ధి పన్నులు ఎలాగైనా తప్పవు. ఈ పన్నుద్వారా ప్రభుత్వానికి చాల డబ్బువస్తుంది. కొంత ఖర్చు యిలా పూడ్చుకోవచ్చు. రిజర్వాయరు నిర్మాణానంతరం యీ ప్రాంతాల్లో చెరువుల అవసరంలేదు. ఈనాడు చెరువు గర్భాలుగావున్న 3 వేల ఎకరాల భూమినీ మార్కెట్టు ధరకు అమ్మడం ద్వారా ప్రభుత్వానికి ధనం చేకూరుతుంది. పై భాగంలో నివశిస్తున్న రైతాంగం కూడా విరాళాలు యివ్వడానికి యీ నాటికీ వ్యతిరేకత చూపలేదు. ప్రభుత్వం ప్రజలను ఆశ్రయించాలేగాని, ప్రజలు దాతలుగా ముందుకువచ్చి ప్రభుత్వానికి అన్ని విధాలతోడ్పడతారు. ఈ ప్రాంతాల ప్రజలు యిట్టి వాగ్దానాలు లోగడే చేసి వున్నారు.

రిజర్వాయరు నిర్మాణానికి తక్షణం పూనుకోవాలి

కృష్ణాజిల్లాలో వేలాది ఎకరాల భూమిని, లక్షల టన్నుల ఆహార పంటను, దేశానికి వెన్నెముక అయిన రైతాంగాన్ని రక్షించే ముఖ్య సమస్య ముంపునివారణసమస్య. బుడమేటికి రిజర్వాయరు నిర్మించడం ద్వారా మాత్రమే యీవరద నివారణ సమస్యను మనం పరిష్కరించ గలం గుతాం విచారణలు,పరిశీలనలు అన్నీ పూర్తి అయి ప్రభుత్వం చేతుల్లో వున్నవి. కేంద్రప్రభుత్వ ఆమోదం కూడా వున్నది. ఆంధ్ర ప్రభుత్వం వెంటనే యీ రిజర్వాయరు నిర్మాణానికి పూనుకోవడం మంచిది, యిది తక్షణ కర్తవ్యం.

మరొక విషయం కూడా మనం గమనించాలి. ఇట్టి వరద నివారణ స్కీములు మరికొన్ని కేంద్ర ప్రభుత్వానికి సూచించడం జరిగింది. ఆమోదించబడిన ఈ రిజర్వాయరు స్కీముకు వెనుకకు నెట్టడం జరిగితే, మిగతా స్కీముల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుమాన దృష్టితో చూడవచ్చు. చివరకు మన స్కీములు ఏవీ ఆమోదింప పడకుండా వుండే ప్రమాదం కూడా వున్నది. ఆంధ్ర ప్రభుత్వం వెంటనే యీ రిజర్వాయరు నిర్మాణానికి పూనుకోవడం మంచిది, యిది తక్షణ కర్తవ్యం.

బుడమేటి రిజర్వాయరు నిర్మాణానికి వెంటనే ప్రభుత్వం పూనుకొనేటట్టు చేసి డెల్టాను ముంపునుంచి కాపాడుకొనుటకు రైతాంగం ముందుకు రావాలి.



ఆంజనేయస్వామి దేవాలయం - రాజమండ్రి

రసాయన శాస్త్రం

[ఆరంభదశ]

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

మానవుణ్ణి జంతు స్థితినుంచి ఒకమెట్టు ముందుకు తెచ్చినవి పనిముట్లు. రాతితోనూ, కర్రతోనూ చేసిన పనిముట్లు. ఇవి మొదట్లో ఆయుధాలు మాత్రమే. కాని రానురాను వీటిలో కొన్ని ఆయుధాలుగానూ, మరికొన్ని ఉపకరణాలుగానూ విభజన పొందాయి. అంతేగాక రాయి, కర్ర, తోరాట్, ఎముక, దంతము, కొమ్ముకూడా పనిముట్లు తయారికి పనికి వచ్చాయి. ఈ పనిముట్లు తయారీలో ఒక్కొక్క అభివృద్ధి సాధించటానికి మనిషి కొన్ని వేల ఏళ్ళు తీసుకున్నాడు. దీనికి కారణం మనిషి జ్ఞానం మీదనూ ఎక్కువగా అనుభవం మీద ఆధారపడటమే.

రాతియుగపు సమాజంలో పెద్ద పరిణామాన్ని తెచ్చిపెట్టినవి లోహాలు. భూమిలో దొరికే ముడిలోహం నుంచి లోహాన్ని వేరుచేసే పాటి జ్ఞానాన్ని మనిషి సంపాదించాడు. కంచు అనే మిశ్రలోహం మానవుడికి రకరకాల ఉపయోగపడ సాగింది. బాణాలకూ, శూలాలకూ, ములుకులూ, గొడ్డళ్ళూ, కత్తులూ మొదలైన వాటికి రాయికన్న కంచు ఎన్నో రెట్లు ప్రశస్తమైనది. కంచుతోబాటే మనిషి రాగీ, బంగారమూ తయారు చెయ్యటం నేర్చాడు. ఈ మూడు లోహాలూ పరికరాలు చెయ్యటానికీ, పాత్రలు చెయ్యటానికీ, ఆభరణాలు చెయ్యటానికీ,డబ్బుగానూ కూడా పనికి వచ్చాయి. ఈ డబ్బు వ్యాపార విస్తరణకు పనికివచ్చింది. ఆదిమ సంఘాల మధ్య వ్యాపారం స్నేహసంబంధాలు పెంపొందించటానికి తోడ్పడింది. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ లోహాలతో మారణాస్త్రాలు తయారు చేసి ఇతర సంఘాలను జయించాలని ఆ కాలపు యోధుల్లో నాయకులూ, నాణాలు తయారుచేసి వ్యాపారం ద్వారా స్నేహ సంబంధాలు పెంచుకోవాలని ఆనాటి శాంతికాముకులూ ఘర్షణపడి వుండవచ్చు.

ఏమైనా మనకు ముఖ్యమైనది ఆ కాలపు మానవులకుల రసాయన శాస్త్రజ్ఞానం. కొద్దిమంది కొన్ని రసాయన ప్రక్రియలు కనిపెట్టటంచేతనే రాగి, ఇత్తడి, తగరమూ, కంచు, బంగారమూ, వెండి, జింకూ, మరి కొన్ని వేల ఏళ్లు గడిచాక ఇనుమూ, తంచూసి ఈనాడు మనం నవ్వవచ్చు. కాని దీని ఆధారంతో ఆనాటి రసాయనవేత్తలు ఎన్నో ప్రయోగాలు చేశారు. ఫలితాలు కలగకపోతే ప్రక్రియలు మార్చారు. ఇటువంటి ప్రయోగాల ఫలితంగా బంగారమైతే లభించలేదుగాని, బంగారంకంటెఎన్నో రెట్లు విలువైన రసాయన విజ్ఞానం మానవుడి హస్తగతమయింది. వారి ప్రయోగాలే ఆధునిక రసాయన శాస్త్రానికి పునాదిగా ఉపకరించాయి.

మధ్యయుగంనాటి రసాయన వేత్తలు తాము చేసిన ప్రయోగాల నుంచి ఎక్కువ విజ్ఞానం సంపాదించకపోవటానికి చాలా కారణాలున్నాయి.

(మిగతా 6 వ పేజీలో)

వుక్కూ, ఇతర లోహాలూ, మిశ్రలోహాలూ వచ్చాయి.

అయితే ఈ లోహాలలో ఏవి మూలపదార్థాలో, ఏవి మిశ్రలోహాలో, అసలు సృష్టిలో మూలపదార్థాలంటే ఏమిటో, వాటిని నిర్వచించటం ఎట్లాగో ఆధునిక యుగంలోనే మనిషి తెలుసుకున్నాడు.

ఆదికాలపు తాత్వికులు పంచభూతాలే వస్తుజాలాని కంతకూ పునాదిరాళ్ళని నమ్మారు. పృథివ్యాపస్తేజోవాయురాకాశాలు-భూమీ, నీరూ, నిప్పూ గాలీ, ఆకాశమూ సృష్టికి మూలపదార్థాలన్నారు. ఈ దేశంలోని మన తాత్వికులు చెప్పినట్లే క్రీస్తుకు వాలుగు శతాబ్దాలకు పూర్వం పుట్టిన అరిస్టాటిల్ అనే గ్రీకు తత్వవేత్తకూడా భూమీ, నీరూ, నిప్పూ, వాయువూ అన్న నాలుగూ మూలపదార్థాలనీ, నేడ్డి, చలీ, తడీ, పొడీ అనేవి నాలుగూ స్థితులనీ నిర్వచించాడు. గ్రీక్ భాషలో రచించిన రసాయన శాస్త్రగ్రంథాలు వెయ్యి సంవత్సరాల అనంతరం తర్జుమా అయి అరేబియాకు చేరాయి.

మానవుడి అవసరాలేగాక, దురాశ కూడా శాస్త్రజ్ఞానాన్ని అభివృద్ధిపరచటం ప్రతియుగంలోను మనం గమనించవచ్చు. మనం లోగడ అనుకున్నట్టు శాస్త్ర విజ్ఞానం సోమలిస్టు తత్వంతో కూడుకున్నదైనప్పటికీ, అది దోపిడీవర్గాల చేతిలో కూడా కొంత అభివృద్ధి చెందింది. మనం ఆక్షేపించవలసిందల్లా అది పాక్షికమైన, పరిమితమైన అభివృద్ధి అనే. వుదాహరణకు, సామ్రాజ్యవాదులు తెచ్చిపెట్టిన రెండు ప్రపంచ యుద్ధాల ఫలితంగానూ బోలెడంత శాస్త్రజ్ఞానం అనతరించింది పరమాణువును భేదించి అందులోని శక్తిని విడుదలచేసే జ్ఞానం యుద్ధోన్మాదులకు కూడా అవసరమే. ఆ శక్తిని శాంతియుతంగా వినియోగ పర్చాలన్నా, అణ్వస్త్రాలను నిషేధించాలన్నా మనకు దురాశాపరులు కలిసిరారు.

రసాయన శాస్త్రజ్ఞానం అభివృద్ధిలోకి రావటానికి కూడా దురాశాపరులు తోడ్పడటం జరిగింది.ఇనుమూ, సీసం మొదలైన "క్షుద్ర" లోహాలను బంగారంగా మార్చటానికి ఎందరో "రసాయన వేత్తలు" ఎన్నో రకాలుగా కృషి చేశారు. ఏ కృషి సాగించటానికైనా కొన్ని సిద్ధాంతాలుండాలి. లేకపోతే అయోమయమైన ప్రయోగాలు జేయటం జరుగుతుంది. కాని అప్పటివారికి తెలిసినదల్లా పంచభూతాల సిద్ధాంతమే. భూమి నిప్పుగా మారితే గంధకం ఏర్పడుతుందనీ, నీరు వాయువుగా మారితే పాదరసం అవుతుందనీ, ఈ రెండూ సరిఅయినపాళ్ళలో సంయోగం పొందితే బంగారం వస్తుందనీ ఒక సిద్ధాంతం! ఈ సిద్ధాం

'జాగీతె-రహో'లో సుమిత్ర

సమితికి సమర్పించిన భూమి అసలు వారిది కానేకాదనీ, అది ప్రభుత్వ భూమి అనిన్నీ". మళ్ళీ మా నోళ్లు అలా కొంతసేపు తెరుచుకొని వుండిపోయినై.

భూమయ్య భూదానం

ఆనాటి దినపత్రిక ఐదవ పేజీ బాల్య కాలంలో చూసి మా నోళ్ళు అలా తెరుచుకుని ఉండిపోయినై. ఏమీ అంటే, దాంట్లో భూమయ్య మందస్మిత వదనారవిందంతో ఆజైత్రయాత్రకు బయలుదేరాడు. దానికింద "భూదాన యజ్ఞానికి ఐదు వందల ఎకరాలు దానముచేసిన త్యాగోపజీవి" అని అచ్చులో వ్రాసి ఉంది. దానికిందే కొంచం చిన్న అక్షరాలలో ఏమేమో భూమయ్య చేసిన భూదానంగురించే వ్రాసి వుంది. కాని మాకు అదంతా చదివే ఓపిక లేకపోయింది. కారణం: మా ఊరికి అంత అనన్య గౌరవం (మా ఊరి పేరు అనన్య ప్రచారంగల పత్రికలలో ఇంతక్రితం ఎప్పుడూ పడలేదు లెండి) ఇంతపూర్వం ఎప్పుడూ కలిగియుండలేదు. ఆ మహానందంతో మేము ఉక్కిరిబిక్కిరి ఐపోయాం.

భూమయ్య మా ప్రాంతం మొత్తం మీద పెద్ద భూస్వాములలో రెండవవాడు భూసంపదమట్టి. ఇంకా చరాస్తిలో భూమయ్యదే పైచేయి. ఇంతక్రితం మా ఊరు చుట్టుపట్ల ఇరవై మైళ్ళ గ్రామాలవరకు భూములన్నీ, ఏ కొంచెమో విడిచి, మా భూమయ్యవే. ఐతే పాడుబడ్డ రక్షిత కౌలాన్ల శాసనం వచ్చేస్తోందని భూమయ్య పసిపట్టగానే ఏకీదమ్మున స్వంత వ్యవసాయానికి ఎక్కువైన భూములన్నీ అమ్మేశాడు. కౌలాన్లనందరినీ పాలేర్లుగా మార్చేసి స్వంత వ్యవసాయం ట్రాక్టర్లతో, ఇంజన్లతో మొదలెట్టాడు.

ఆయన భూములుచేస్తూ కృతజ్ఞతలేని ఎడేకారి సజ్జంతా ఆయనమీద తిరగబడి నానా విధాల ఆయనను అల్లరిపెట్టారు. ఐతేఏం ఆయన కుమారరత్నం ఒకేసారి పన్నెండుగురిని గడ్డివాములో వేసి సజీవ దహనం చేయడంతో, మొత్తం రాలుగాయలందరూ పుట్టలూ గుట్టలూ పట్టుకుని పరారైనారు. ఇది ఏడేండ్ల క్రిందటి సంగతి. తర్వాత ఆ కుమారత్నాన్ని చిత్రవధ చేశారనుకోండి. ఐతే ఏం. ఇంత రోజులు మారినా భూమయ్య పేరు చెబితే బంగారంలాంటి భూమైనా పండదంటే చాలు భూమయ్య గూర్చి మీకు కొంత అర్థమై వుండవచ్చు. అలా ఒక్క మడి భూమైనా ఎందరో ప్రాణాలను బలిపెట్టిన భూమయ్య భూదాన యజ్ఞానికి ఐదు వందల ఎకరాలు సమిధలుగా చేసాడంటే మా కందరికీ ఆశ్చర్య కలిగించిన మాట వాస్తవమే ఐనా, నాకుమాత్రం తర్వాత ప్రాణం చివుక్కుమన్నది నుమండీ! చెప్పొద్దూ. వెంటనే కెళ్ళి "ఏమిటయ్యా! భూమయ్యా! నీకు పిచ్చా! చాదస్తమా? ఇదేం జులాయి తనమయ్యా?' అంటూ కొంచెంఘాటుగానే అన్నాను. కాని ఆయన మాత్రం చిరునవ్వుతో నొక్కన్న పిలిచి నాలుగు బత్తాయిపండ్లు నా చేతిలో పెట్టించి పంపించాడు.

ఆ రోజు మా ఊరిలో గొప్ప సభ. పట్నం నుంచి ఎవరెవరో వచ్చారు. మా ఊరు మహా వెలిగి పోతుంది. భూమయ్యనుకుర్చిమీద కూర్చోపెట్టి, పూలదండలువేసి, ఏమేమో ఆయనను పొగుడుతూ మాట్లాడారు. చివరకి భూమయ్య కూడా లేచి తన ఎప్పటి చిరునవ్వుతో "నాదేముంది అంతాభగవదిచ్ఛ. ఇదోత్యాగమా..." అంటూ ఇంకా ఏమేమో మాట్లాడాడు. దానపత్రం పట్నంనుంచి వచ్చిన ఎవ్వరికో భూమయ్య సమర్పించడం, అందరూ రెండుచేతులూ కొట్టుకోవడంతో సభ సమాప్తినిచ్చింది.

వారంరోజుల తరువాత మాఊరి పత్రికలో మా ఊరిపేరు ఎక్కింది. "భూమయ్యగారు భూదానయజ్ఞ సమితికి సమర్పించిన భూమి అసలు వారిది కానేకాదనీ, అది ప్రభుత్వ భూమి అనిన్నీ". మళ్ళీ మా నోళ్లు అలా కొంతసేపు తెరుచుకొని వుండిపోయినై.

దేవప్రియ

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు

అతిమూత్ర వ్యాధి వారంరోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా 'చక్కెర పోవుట' అతిమూత్రవ్యాధి అంటారు. (DIABETES) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడిన వారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు దీనికి డాక్టర్లు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా వశం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలంమాత్రం చక్కెర తాత్కాలికంగా నిలచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం,ఆకలి, తరచుగాచక్కెరతోమూత్రం బయలు వెడలుటము, దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర, యితర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ అధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేలకు వేలమంది మృత్యుముఖంనుండి బైటపడ్డారు.దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజు నుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధిక మూత్రంగూడ నివారిస్తుంది. మూడురోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పథ్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరములేదు ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికివ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్ళలబుడ్డి ఖరీదు రు. 6-12-0 ప్యాకింగు, పోస్టేజి ఉచితము.

Venus Research Labortory
(V. R.) P. B. No 587 Calcutta-1

హైవేసు డిపార్టుమెంటు చిట్ టెండరు నోటీసు

ది 29-5-1956 తేదీ మంగళవారము సాయంకాలము 4 గంటల వరకు కాకినాడ హైవేసు సూపరింటెండింగు యింజనీయరు వారిచే మాచేడుమిల్లి నుండి చింతూరు మై % - 33/4 వరకూ తూర్పుగోదావరిజిల్లాలో రోడ్డు క్రింద మాపించిన రీచ్చీలప్రకారము రోడ్డువేయుటకు సిలువేసిన టెండర్లు తీసుకోబడును.

టెండరు ఫారములు ది 11-5-56 నుండి 28-5-56 వరకూ ఆఫీసు పనిచేయుకాలమున ఒక్కొక్క రీచ్చికి రూ 10-2-6 సేల్సు టాక్సుతోసహా (యీ సొమ్ము వాపసు యివ్వబడదు) రాజమండ్రి డివిజనల్ యింజనీయరు వారి పేరన III other remittances కట్టి చలానాతో దరఖాస్తు చేసిన వారికి యివ్వబడును. అరవ అయిటముకు కృష్ణా డివిజనల్ యింజనీర్సు పేరన కట్టవలెను.

టెండర్లు ఆరోజునే సాయంకాలము గం. 4-15 నిమిషములకు తెరవబడును.

ఒక్కొక్క రీచ్చీపని పూర్తిచేయుకాలము 12 నెలలు.

	పని పేరు.	ప్రథమ ధరావత్తు సొమ్ము.
1	మాచేడుమిల్లి - చింతూరు రోడ్డు మై % - 6/2 వరకు చేయుటకు	రూ. 3500
2	,, ,, మై 6/2 - 3/2	రూ. 3800
3	,, ,, మై 13/2 - 16/0	రూ. 1350
4	,, ,, మై 16/0 - 22/2	రూ. 15000
5	,, ,, మై 22/2 - 33/4	రూ. 3800
6	అవనిగడ్డ - కోడూరు రోడ్డు మై % - 8/0 అభివృద్ధిచేయుట	రూ. 6610

హా॥ రా॥ శాయోజిరావు,
సూపరింటెండింగు ఇంజనీయరు, హైవేసు, ప్రథమ సర్కిలు-కాకినాడ.

Мы изучали русский язык без учителя

We Studied Russian without a teacher

YES, Russian is as easy as that if you study with Mme. Potapova's two volumes. Mme. Potapova's books simplify the language and enable you to master it with ease.



Also available:
English-Russian Dictionary (20,600 words) Rs. 3
Urdu-Russian Dictionary. Rs. 5/10
Hindi-Russian Dictionary (35,000 words) Rs. 5/10
English-Russian Dictionary (30,000 words) Rs. 9/5
Russian-English English-Russian Dictionary (17,000 words) Rs. 1/14
English-Russian Phrase book As. 15
Postage Extra.

Price: Part I: Rs. 2 Part II: Rs. 2/12

Available with:

STALL NOS. 350 & 351
Godavary Pushkaram Exhibition : Rajahmundry.
Visalaandhra Publishing House, Vijayawada - 2.
People's Book House, Hyderabad (Dn.)

V/O MEZDUNARODNAYA KNIGA, Moscow 200, U.S.S.R.

చిన్నారిలోకం

★ కథానిక

మూగ జీవాలు

"అమ్మా ఆకలవుతోందే!" అన్నాడు బాబిగాడు. తల్లికళ్ళనుంచి నీళ్ళు జలజలా రాలాయి. బాబిగాడిని ఒళ్లోకి తీసుకొని గుండెకు హత్తుకుంది తల్లి, మెల్లగా వాడితల నిముర్తూ. "లేచు బాబూ! ఈ యాల పొద్దున్నే లెగసి ఓరి మొగం నూశినానోగాని యాడా ఓ పుకిటి ముద్దయినా కొర ... ండ!" అని యేడ్చింది తల్లి. బాబిగాడు "అమ్మా!...అమ్మా...! ఒక్క...ముద్దనాలే...ఆక లేత్తోందే అమ్మో! ఆకలే...యింకపుండ లేనే!" అని ఆకలిబాధకు తాళలేక తల్లికాళ్లకు చుట్టేసుకొని సాములాగా మెలికలు తిరుగుతూ బావురుమన్నాడు. కొడుకు ఆకలిబాధ, ఏడుపు చూడలేక కన్న తల్లి హృదయం తరుక్కుపోయి గట్టిగా కళ్ళుమూసుకుంది.

"అయ్యో! బగవంతుడా! నేనేం పాపంసేశాను తండ్రీ! బిడ్డకు యింత గంటయినా కానిపోసే శక్తి లేకుండా సేశావే!" అని విలపించింది తల్లి. బిడ్డను కావులించుకొని అంది; "నేనేం చేసేరిబాబూ! ఈయాల పొద్దుటాలనుంచీ కాళ్ళిరిగే టట్టు తిరిగినా ఒక్కతల్లియినా యింత కబళం ముద్దేసిందే కాదు. ఏం సేత్తాం? నువు కర్మ! ఈ బతుకు బిట్టా తెల్లారా లిన్దే!" అని గ్రుడ్లనీరు కుక్కుకుంది తల్లి. కాని బాబిగాడు ఏడ్పు మానలేదు. మట్టిలోపడి దొర్లుతూ "ఆకలి! ఆకలి!" అంటూ విలపిస్తున్నాడు.

తల్లి యింకా వాడిబాధ చూడలేక, "సరే! మళ్లీ యెల్లొత్తా బాబూ! ఏ తల్లయినా దయజేస్తే కూసింత పెడతాదేమో!" అని చీరకొంగుతో కళ్ళు తుడుచుకొని, వూళ్లోకెళ్ళి పోయింది.

బాబిగాడు యేడ్చి యేడ్చి అలసిపోయాడు. ఏడ్చే ఓపికకూడాపోయి బాతో మాట్లాడ ప్రారంభించాడు. అమ్మ యాయటికెళ్ళింకిదా యేమో తీసుకురాకపోతుందా అనడానికి అని వాడు తల్లి గాకోసం వెయ్యి కళ్లతో ఎదురు చూడటం ప్రారంభించాడు. వాడి ప్రతినిమిషం ఒక యుగంలాగ గడుస్తోంది. ని మి షా ల్ని లెక్క పెడుతూఅలాగే పడుకున్నాడు. తల్లి యింకా రాలేదు. "ఎంతకీరాదేం అమ్మ!" అని గొణుక్కుంటూ, మూలుగుతూ అటూ ఇటూ దొర్లుతున్నాడు. ఏతాటాకు చప్పుడయినా తల్లి వస్తుందేమోనని ఆశతో లేచి కూర్చోబోయేవాడు. కానినడుంనొప్పి బుట్టి క్రింద పడిపోయాడు. కడుపులో ఆకలి దహించుకుపోతూవుంది. దాహంతో నాలిక పిడచగట్టుకుపని పోతూవుంది. వాడికి తల్లిమీద కోపం ముంచుకు వస్తోంది. "ఎక్కడ సచ్చిందో! దరిద్రపుముండ! ఎంతకీ వచ్చినాబడేం? ఒట్టి నా కూసింతపెడితే అడిసి కూకుని అదికాత్తా పండిలాగా మెక్కుతోందేమో!" అనుకుని కసి దీరా తల్లిని తిట్టాడు. ఏడ్చి గొణుక్కుంటూ పళ్ళు పటపట కొరికాడు.

ఆకలి మండిపోతూంది. దాహం జాస్తయింది. ఇకవుండబట్టలేక చుట్టూ చూశాడు. దగ్గరలోనే చిన్న దొరువు కనిపించింది. వాడి కళ్ళు ఆశతో మెరిశాయి. లేవబోయాడు కాని లాభం లేకపోయింది. లేని ఓపిక తెచ్చుకుని అతికష్టంగా నేల మీద పాకుతూ పాకుతూ వెళ్లాడు దొరువు దగ్గరకు. నీళ్ళు బురదలుగా, ముక్కిగా వుండి ఘండాలపు కంపు గొడుతున్నాయి. అక్కడే ఆ దొరువులో పందులు స్నానంచేసి వెళ్ళాయికాబోలు దొరువు దొడ్డున పందుల అడుగుజాడలు కనిపిస్తున్నాయి. నీళ్లనుంచి వచ్చే దుర్వాసనకు ముక్కులు పగిలిపోతున్నాయి. నీళ్ళ మీద పచ్చగా పాచిగడ్డితేలుతూ వుంది. ఆ నీటిని చూడగానే బాబిగాడికి వాంతి వచ్చినంత పనయింది. అయినా దాహాన్ని ఆపుకోలేక, కళ్లు గట్టిగామూసుకుని పోటెటితో నీళ్లుతీసుకొన్నాడు. నీళ్ళను నోట్లో పోసుకుని బలవంతంగా రెండు గుటకలు వేశాడు. ఇంకా తాగలేక, "ఓ...!"అని కక్కివేశాడు. మురికినీళ్ళు కడుపులోకి వెళ్ళి కడుపునంతా జేవినట్లనిపించింది. ఏమయినా కాస్త ప్రాణం నిలిచింది. నోరంతా దుర్వాసన కొడుతూంటే కేకరించి వుమ్మివేశాడు. ఇక ఆ దుర్వాసన భరించలేక దొరువులోనుంచి లయటపడ వచ్చాడు. మెల్లగాలేచి నిలబడి తూలుతూ, త్రుళ్లుతూ తా నింతవరకు ముందున్న ప్రదేశానికి చేరాడు.

తల్లి యింకా రాలేదు. అయినా యిప్పుడు బాబిగాడు కాస్త శాంతించాడు. కానిని నీళ్లు వాడి కడుపులోకి పోగానే వాడి కోపం కాస్త తగ్గినట్లు నిపించింది. అంత మధ్యాహ్నమప్పుడు కాళ్ళు కాలుతున్నా లెక్కచెయ్యకుండా తనకోసం తల్లి అన్నం తీసుకు రావటానికి వెళ్ళితే, తను అదంతా మరిచిపోయి తల్లిని ఎన్నో తిట్లు తిట్టి, ఆమెను అనుమానించినందుకు బాబిగాడు ఎంతో పశ్చాత్తాపపడి యేడ్చాడు. ఇంకెప్పుడూ తల్లిని తిట్టకూడదని శపథంచుకున్నాడు.

తల్లి యింకా రాలేదు. బాబిగాడి కడుపు ఆకలితో నకనకలాడుతోంది. సోమ వస్తోంది. ఆకలి కళ్ళతో తల్లి రాకకోసం యెదురు చూస్తూ ఏడుస్తున్నాడు.

తల్లి పరుగెత్తుకుంటూ వచ్చింది. కాసేపటికి ఆమెముఖంలో ఏదో భయం కనిపిస్తూంది. రొప్పుతూ, రోజుతూ వచ్చి బాబిగాడి దగ్గర కూలబడింది. బాబిగాడి దృష్టి అంతా తల్లి చేతిలోవున్న గిన్నెమీదనే వుంది. కబకబా ఆకలితో తల్లిచేతిలోవున్న గిన్నెను లాక్కున్నాడు. చూచాడు. గిన్నెలో ఒక్క అన్నంమెతుకయినా లేదు. అది చూచేసరికి వాడికి మరింత ఆకలయింది. వాడి నరాల్లో కోపం ఉవ్వెత్తున కట్టలు తెంచుకుని ప్రవహించింది. తాను యింతసేపు ముందు తల్లి విషయంలో ఏమని నిశ్చయించుకున్నాడో అదంతా ఆ క్షణంలో మర్చిపోయాడు. ఒళ్ళు తెలియని కోపంలో గిన్నెతీసుకుని తల్లి ముఖం మీద గిరాటువేశాడు. ఇదంతా ఒక క్షణంలో జరిగిపోయింది. తల్లి ఏదో చెబుదామని చూచింది. కాని బాబు ఆ అవకాశం యివ్వకుండానే గిన్నెను తల్లిముఖానికేసి కొట్టాడు.

తల్లి ముఖాన ... దెబ్బగిలింది. రక్తం కారుతోంది. తల్లి నిప్పులు గ్రక్కే కళ్ళతో చూస్తూ అమాంతం లేచి బాబిగాడిజుట్టు పట్టుకుంది. "ఎదవనచ్చినోడా! నీకోసమని తిరిగి తిరిగి యాడా ముద్దదొరక్కపోయేసరికి సిరకికి ఒకరంటో దొంగతినంచేసి యీ కొట్టితీసుకొస్తే నన్ను కొడతానంటవా! నీ జిమ్మడ! నీ సేతులిరగా!" అని వీపుమీద ఫెడీ ఫెడీమని గుద్దింది. బాబిగాడు క్రిందపడి ఏడుస్తూ తల్లిని కాళ్ళతో తంతూంటే ఆమె మరింత గట్టిగా కొట్టింది. ఆ దెబ్బలకు ఓర్చుకోలేక బాబిగాడు బావురమన్నాడు. బాబిగాడు ఏడుపుమొదలగానే తల్లి హృదయం నీరయిపోయింది. కోపమంతాపోయి దుఃఖం ఉబ్బి ఉబ్బి వస్తూంగింది. బాబిగాడిని కావులించుకొని తల్లి గొల్లున ఏడుస్తూ, "నేను ఒక్కదానట్టు పుట్టాన్ని బాబూ! నా చేతులు కాలిపోను! పాపిట్టి దాన్ని! ఇంకెప్పుడూ కొట్టను బాబూ! పాడుదరిద్రం నా కిట్టా కోపం తెప్పించింది" అంది. తల్లి అంత ప్రేమగా మాట్లాడుతూవుంటే, బాబిగాడు హృదయంలో గూడుకట్టుకున్న దుఃఖమంతా ఒక్కసారిగా పొంగింది. తల్లి రొమ్ముమీద తలపెట్టి 'అమ్మా!' అని యేడ్చి గుండెబరువు తగ్గించుకున్నాడు.

తల్లి బాబిగాడి తలనిమురుతూ "మన బతుకులింతేలే బాబూ! ఇదుగో యీ రొట్టె తిను బాబూ!" అని కొంగున కట్టివుంచిన ఒక జొన్నరొట్టె విప్పి బాబు చేతిలో పెట్టింది.

అది చూడగానే బాబిగాడు మళ్లీ యేడ్చి అన్నాడు. "నేను శండాల పోణ్ణి అమ్మా నిన్ను తిట్టాను! కొట్టాను!" అని సగం రొట్టె విరిచి తల్లికివ్వబోయాడు. తల్లి గుడ్డ నీయ కక్కుకుంటూ, "వద్దు బాబూ! నాకంతి ఆకలిగా లేదులే! నువ్వుతినుబాబూ!" అంది. "కాదమ్మా నువ్వు తినందే నేనూ తినను పో!" అని రొట్టెను దూరంగా పెట్టాడు.

నీళ్లకు కొంచెం దూరంలోనే ఒక కుక్క పడుకొనివుంది. దానికి కూడ పాపం ఎంత ఆకలిగావుందో ఏమో! నోటివెంట చొంగకారుస్తూ, లొట్టలు వేస్తూ ఆకలి కళ్ళతో రొట్టెవైపు చూస్తోంది. బాబిగాడురొట్టె క్రింద పెట్టగానే దాని కళ్ళు ఆనందంతో మెరిశాయి. ఆహంతం ఒక్కసారి ముందుకుకి రొట్టె ముక్కను నోట కరచుకొని దౌడు తీయడం ప్రారంభించింది.

అదిచూచి తల్లీ కొడుకూ ఒక్కసారి నివ్వెరపడిపోయారు. బాబిగాడు బావురమన్నాడు. తల్లి హృదయం తరుక్కుపోయింది. కోపంతో ఆమె కళ్ళు రెండూ చింతనిప్పుల్లాగా ఎర్రనైయి మూర్చున్నదల్లా అమాంతంలేచి కుక్కనుపట్టుకోడానికి దాని వెనకనే పరుగెత్తడం మొదలెట్టింది. కుక్క శరవేగంగా పరుగెత్తి పోతూవుంటే తల్లి రొజుతూ, రొప్పుతూ, తూలుతూ, త్రుళ్ళుతూ దాన్ని వెంటాడింది. ఇద్దరూ అలా యెంతదూరం వెళ్లారో!

బాబిగాడు తల్లికోసం ఎదురు చూశాడు. తల్లి యెంతసేపయినా రాకపోయేసరికి వాడు భయపడ్డాడు. గంట గడిచినా తల్లిరాలేదు. తల్లిని వెతుక్కుంటూ బయలు దేరాడు. ఒంట్లో ఓపికలేదు. ఎండకు కాళ్ళు మాడిపోతున్నాయి. ఆకలేస్తుంది. ఐనా లేని ఓపిక తెచ్చుకొని నడవసాగాడు. కుడికాలులో తుమ్మముల్లు బలంగా దిగబడింది. "అమ్మా!" బాధగామూలిగి ముల్లును చేత్తోలాగి వేసినడుస్తున్నాడు. వెళ్ళాడు, వెళ్ళాడు. ఎంతదూరమో వెళ్ళాడు.

దారిలో పడిపోయివుంది తల్లి. బాబిగాడు "అమ్మా!" అని పిలిచాడు. ఆమె సమాధానం యివ్వలేదు. ఆమె ముఖం, కాళ్ళుచేతులు, బట్టా, అంతా గాయాల - నెత్తురుమయం. కుడికాలి మీద పెద్దగాయ. కండ వెళ్లకొచ్చి రక్తంకారుతోంది. బహుశా యెంతో సేపు ఆ పిచ్చికుక్కతో పోట్లాడి వుంటుంది. ఆ రక్తం చూడగానే బాబిగాడు కెవ్వున కేకవేసి తల్లి మీద వాలిపోయాడు.

రచన:

పాపాయి

ప్రాణులవేగం

ఒక గంటకు

పావురం	62 మైళ్ళు
గ్రద్ద	120
కాకి	60
సాల్మన్ చేప	25
గుర్రం	43
కుందేలు	45
తేడి	49
చిరుతపులి	70
ఎలుక	6
ఏనుగు	25
జిరాఫీ	32
ఒంటె	8-10

దంటూ శ్రీనివాసరావు, ఖిల్లపురం

విచిత్ర జంతువు రెండర్!

మనం ప్రతిదినం కొన్ని కొత్త ప్రాణులను చూస్తుంటాం. కొన్ని కొత్త ప్రాణులను గురించి వింటాం. మనం సాధారణంగా ఆవు, మేక, ఎద్దు మొదలగు జంతువుల్ని చూస్తాం. వీటిలో ప్రతిదీ ఒకటి రెండు పనులకు ఉపయోగపడుతుంది. కాని రెండర్ ఒక విచిత్ర జంతువు. ఇది ఆసియా ఉత్తరాన్ని ఉత్తర ధ్రువ ప్రాంతాలలో దొరుకుతుంది. ఈ ఎక్కడ నివాసీయులకు బహు పయోజనకారి. వారు దీనిచర్మంతో గుడ్డలు తయారుచేసుకొంటారు ఇండ్లు కట్టుకొంటారు. రెండర్ పాలు త్రాగుతారు మాంసం తింటారు. ఇది వారి బండ్లు లాగటానికికూడా ఉపయోగపడుతుంది. చూశారా! రెండర్ ధ్రువప్రాంతీయులకు ఎన్ని విధాల వుపయోగపడుతుందో.

దంటా శ్రీనివాసరావు, ఖిల్లపురం.



పాపికొండలమధ్యగా దిగివస్తున్న గోదావరి దృశ్యం. నదిలో స్టీమ్‌లాంచ్ ప్రయాణిస్తూంది.

పిట్టకథ

దీపం వుండగానే...!

ఒక పావురాళ్ళ యింట్లో ఒక ఎలుక వుంటూవుండేది. ఆ పావురాళ్ళు పెద్ద నిత్యావసరస్తులు. అందువల్ల ఎన్నో పుట్లు ధాన్యం ఆ యింట్లో యెప్పుడూ నిలవ వుండేది.

ఎలుక ధాన్యంవుండే గదికి చిన్న కన్నంపెట్టి...ఆ కన్నంలోనుండి కాలే ధాన్యంను తింటూవుండేది.....ఈ ధాన్యంను చూసి చాలా ఎలుకలు దీని దగ్గరకు చేరినయ్! ఆవన్నీ యీ ఎలుకను ఎంతో గౌరవంగా, మర్యాదగా చూడసాగినయ్. ఈ ఎలుక దగ్గర ... వుండి...భయభక్తులను ప్రదర్శిస్తూ వుండేవి.

ఈ ఎలుక వాళ్ళిందరిమీద అధికారం చలాయిస్తూ వుండేది. ఆ ఎలుకలు ధాన్యంకు పొట్టుతీసి..... బియ్యంగా చేసి దీనికి తీసుకొనివచ్చి పెడుతూ వుంటే..... ఇది, తిరుగుతూ వుండేది — ఆ ఎలుకలు ఇది చూడకుండా ... నిద్రపోతున్నప్పుడు కొంత ధాన్యం తీసుకొని, అవి వుండే యింట్లో దాచుకుంటూ వుండేది.

ఇలా వుండగా ... ఒకసంవత్సరం పెద్ద కరువు వచ్చింది. ధాన్యం ఎక్కడా దొరకలేదు. పావురాళ్ళు ఆ ధాన్యంను ఒకరోజు తీసేసి ఎవరికో అమ్మేశాడు!

మర్నాడు ఎలుక నిద్రనుండి లేచి చూసేసరికి...ఎవరూలేరు! ఎలుకలన్నిటినీ అధికారస్వరంతో పిలిచింది! ఏవీపలుకలేదు. అక్కడలేవుకూడా! ఇంతలో ఒకఎలుక అటుపోవడంచూసి "ఏయ్,ఏమిటా పొగరు?...వెళ్లినాకు బియ్యం తీసుకురా!" అని ఆజ్ఞాపించింది దానికి. అది నిర్భయంగా, నీతో నాకేమిటి అన్నట్టు..."ఫో...ఫో!" అనేసి వెళ్ళిపోయింది. చేసేదేలేక ఎలుకే స్వయంగా కన్నం దగ్గర కెళ్ళింది! కానీ అక్కడ ధాన్యంలేదు! ఆకలి దహించుకుపోతోంది!

ఈన దగ్గరవున్నప్పుడు తిన్న యెలుకల్ను వెళ్ళి అడ్డగించింది. కానీ - అవి వెనవి పరిచినయ్! "అయ్యో...! నేను, ధాన్యం వున్నప్పుడే యిలా ఖర్చుచేయక...వెనుక కొంత దాచుకుంటే యెంత బావుణ్ణు!" అని విచారించింది!

అందుకే మన పెద్దలు 'దీపం వుండగానే - ఇల్లు చక్కబర్చుకోవాలి!' అన్నారు.

పిళ్ళా సుబ్బారావు శాస్త్రి

పాడు చదువు!

వీధులన్నీ
దుమ్ముతోను నిండిపోయె
భగ్గుమనెడు
మండు టెండ కాచి కాచి
ఉక్కతోను చంపివేసె!
ఆటలాడ వీలులేక
ఎటకుపోవ మనసు పోక
కాలు చేతు లాడకపుడు
తల్లడిల్లి పోతినపుడు!
మేఘమపుడు పట్టసాగె
చల్లగాలి వీచె నపుడు
జల్లు జల్లు వానకురిసె
వీధులన్ని నింపివేసె!
రమ్ము!, రమ్ము! వానతల్లీ!
చల్లనైన నీదుజల్లు
ఒడలిపైన పడినతోడ
మనసు పొంగి
పాటపాడ మనసు కలిగి
ఆటలాడ బుద్ధిపుట్టి
కాగితాల పడవలన్ని
నీటిలోన విడిచిపెట్టి
నన్ను నేనె మరచిపోయి!
బడికిపోవ మరచిపోతి
ఇంటి కేటుల వెళ్ళగలను
ఇపుడు
అమ్మ నన్ను తిట్టునేమొ?
బడికి ఎటుల వెళ్ళగలను?
రేపు
పంతులయ్య కొట్టునేమొ?
ఏమి చదువు! పాడుచదువు!
స్వేచ్ఛలేని పాడు బదులు!
వద్దు! వద్దు! నాకువద్దు!
ఆటపాటలన్ని నేర్పి
కొట్టకుండ తిట్టకుండ
ముద్దుగాను చదువు నేర్పు
మంచిబడులు పెట్టరండి!!

— రచన: తారాచంద్

జౌబూ - జివౌబూ

బాలసంఘం

కురుమద్దాలి.

— మీరు పంపిన అభినందన సందేశమూ, చక్కని చిత్రమూ అందాయి. బాలసంఘాలకు చిన్నారిలోకం సహాయ సానుభూతులు ఎల్లప్పుడూ వుండనే వుంటాయి.

— బాలసంఘం పతాక ఆకర్షణీయంగా వుంటే చాలు. ఎలావున్నా ఫర్వాలేదు. విజ్ఞానం, వినోదం, అభ్యుదయం అనే మాటలు కూడా పతాకంపై వ్రాయవచ్చు. విజ్ఞాన భాస్కరుని చిత్రంగా సూర్యజ్యోతి ముద్రించవచ్చు.

— గిట్టనివాళ్ళు అనేకమంది మీ సంఘానికి ఏమైనా పేర్లు పెట్టవచ్చు. మిమ్మల్ని ఏమైనా అనవచ్చు. కాని మీరు వారికి వచ్చు జెప్పి ప్రయత్నించండి. ఆచరణలో, మీసంఘం కార్యక్రమాలపాలపట్ల వాళ్లకు ఆదరణకలిగేటట్లు ప్రవర్తించండి.

—ఆటల పోటీలవల్ల శరీరానికి వ్యాయామమేగాక మనసుకు ఉల్లాసంకూడా కల్గుతుందికదా? అందుచే ఇవి లాభకరమనే విషయంలో ఎవరికి సందేహం ఉంటుంది?

—"మన సంఘాలు" అంటే రాజకీయ పార్టీ సంఘాలని ఎందుకనుకోవాలి? 'చిన్నారిలోకం' లో 'మనం' అనగానే బాలలమనేగా అర్థం. ఏదో అనాలని అనేవారికి ఏం సమాధానాలు చెబుతాం తెమ్ముడూ!

అభ్యుదయ బాలసంఘం

కోమట్లపేట

మద్యపానంవల్ల వచ్చే అనర్థాలను చిత్రించడానికి, లంచగొండితనం నిర్మూలించడానికి మీరు నాటకాలు వేయబూనుకోవడం చాలా సంతోషింపదగిన విషయం తప్పుతాగివచ్చిన వాళ్ళవల్ల అష్టకష్టాలు పడేది పిల్లలూ, తల్లులూ గదా.

—బాలలలో జాతి, మత విభేదాలు మొదలైనవి రేకెత్తించేవాళ్ళు 'దద్దమ్మ'లు ఎలా అవుతారు? అంతకన్నా హానికరమైన వ్యక్తులే.

—తమలో తాము పోట్లాడుకొని, పిల్లల మనసులలో అశ్రద్ధ కూడదగాని, పిల్లల్ని బాధపెట్టడం గాని ఉపాధ్యాయులకే గాదు, ఎవరికీ న్యాయంకాదు. అయితే అందరూ ఆలాంటివారుండరులే.

కలువత్రయం - నరసరావుపేట

మీకు కోపం రావటం సహజమే. కొన్ని ఇబ్బందులవల్ల అలా జరిగింది. ఇకముందు మీ చిన్నారిలోకం వాక్కుల్ని భంగపరచకుండా ప్రయత్నిస్తాం.

ఫోటో వేయడానికి నిబంధనలేమీ లేవు. ప్రింటు బాగా ఉండాలి. ఫోటో ముచ్చటగా ఉండాలి. ఇవే నిబంధనలు. మీ పాప ఫోటో పంపండి.

అమృతసర్‌లోని సెంట్రల్ వర్క్‌షాపును రైల్వేశాఖ తీసుకొంటుంది.

★

రెస్పర్టబుల్ ప్రాస్టిట్యూట్ అనే ఫ్రెంచి చిత్రంలోని దృశ్యం

★

రసాయనశాస్త్రం

(4వ పేజీతరువాయి)

మొదటి సంగతి పంచభూతాలు పృథ్వికి మూలపదార్థాలన్న సిద్ధాంతం వారిని తప్పుదారిలో పెట్టింది. తాము ప్రయోగాలలో వుపయోగించే పదార్థాల బరువుకన్న రంగుకు ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చారు. కరిగివున్నది ప్రతిదీ నీరే అనుకున్నారు. నిప్పు ప్రతి ప్రతిపదార్థాన్ని విధిగా "శుద్ధి" చేస్తుందనుకున్నారు. ఇందులో కొంత భేదం కూడా ప్రవేశించింది. కొందరు రసాయనవేత్తలు 'యంత్రాల' ప్రయోగాలకు జతచేర్చారు.

అట్లా అనుకూలమైన ... రసాయన వేత్తలు మానవులకు ఎనికిపచ్చే అనేక యోగికి పదార్థాలూ, మిశ్రమాలూ చేయటం కనిపెట్టారు. ఇవన్నీ నాగరికతను ముందుకు తీసుకుపోవటానికి ఉపకరించాయి.

ఆధునిక రసాయనశాస్త్రంయొక్క ఆరంభం 17వ శతాబ్దంలో జరిగింది. అప్పటివరకూ రసాయనశాస్త్రం చాలా అయోమయంలో వుండింది. దానికి కారణం, రసాయనవేత్తలు వింతవింతల ప్రభావం వుపయోగిస్తూనూ ఉన్నారు శరీరమన్నారు. గంధకాన్ని ఆత్మ అన్నారు. పాదరసాన్ని ప్రాణమన్నారు. ఇంతటితో పోనివ్వక బంగారంలో ఒకరకం గంధకం వుంటుందనీ, సీసంలో ఇంకోరకం గంధకం వుంటుందనీ, కొయ్యలో మరొకరకం వుంటుందనీ అన్నారు. రసాయనవేత్తలు వుపయోగించిన పరిభాషలో వుండిన అరాజకత్వమే వారి సిద్ధాంతాలలో కూడా ఉండింది. పదార్థాల రసాయనిక ధర్మాలను ప్రయోగాల ద్వారా రుజువు చెయ్యటానికీ, పనులానికి నిర్దిష్టమైన అర్థాలు ఏర్పరచటానికీ కృషి చేసిన శాస్త్రవేత్త రాబర్ట్ బాయిల్ అనే బ్రిటిష్ శాస్త్రవేత్త. ఈయన బ్రిటిష్ రాయల్ సొసైటీ వ్యవస్థాపన చేసిన వారిలో ఒకడు.

1661లో అంటే, రాయల్ సొసైటీ ఇంకొకసంవత్సరానికిపోయేముందు బాయిల్ ఒక గ్రంథం ప్రచురించాడు. అందులో ఆయన "పంచభూతాల" సిద్ధాంతాన్ని తీవ్రంగా ఖండించాడు. అంటే, అప్పటికి రెండువేల ఏళ్ళుగా అరిస్టాటిల్ నాటి సిద్ధాంతాలు అమలు జరిగాయన్న మాట. వాటిని శాస్త్రీయంగా ఖండించిన వారులేరు. ఈ గ్రంథం ఇద్దరు వ్యక్తులమధ్య సంభాషణలాగా రాయబడింది. అందులో ఒక వ్యక్తి అరిస్టాటిల్ "పంచభూతాల" సిద్ధాంతం నమ్మినవాడు. ఈ పుస్తకంలో బాయిల్ మూలపదార్థాన్నీ, మిశ్రమపదార్థాన్నీ మొట్టమొదటివారి శాస్త్రీయంగా నిర్వచించాడు. "ఇతర పదార్థాలకంటే విడగొట్టబడనివి మూలపదార్థం; విడగొట్టబడిన మిశ్రమపదార్థం, లేక యౌగికపదార్థం." ఈ నిర్వచనం ఈనాటికీంకా అమలులో ఉంది...

అయితే జ్ఞాన వెలుండి మూఢ విశ్వాసాలుకూడా చలామణీ అవుతాయి. ఈ సందర్భంలో రాబర్ట్ బాయిల్ జ్ఞానంకన్న శేషలంతో కూడిన పాతరసాయన వాదాలే ఎక్కువగా చలామణీ అయాయి. బాయిల్ పుస్తకం అచ్చయిన 120 ఏళ్ల అనంతరం, 1782లో జేమ్స్ ప్రైస్ అనే రసాయనవేత్త - రాయల్ సొసైటీ సభ్యుడుకూడానూ!—ఏవో ప్రయోగాలు చేసి బంగారమూ, వెండీ ఉత్పత్తి చేసినట్టు నటించాడు. ఆయన తయారుచేసినబంగారంనమూనా రాజుగారికి (మూడవ జార్జికి) పంపబడింది. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం జేమ్స్ ప్రైస్‌కు గౌరవపట్టంకూడా ఇచ్చింది. కాని శాస్త్రీయ దృక్పథంగలవారు జేమ్స్ ప్రైస్‌ను తీవ్రంగా ఆక్షేపించారు. రాయల్ సొసైటీ అధ్యక్షుడు, సొసైటీ సమక్షాన ప్రయోగాలుచేసి బంగారం సృష్టించవలసిందిగా తాఖీదు పంపాడు. కొన్ని మాసాలు తాత్సారంచేసి ప్రైస్ అంగీకరించాడు. ప్రయోగం చేయవలసిన తరుణం వచ్చింది. ప్రైస్ ఏదో బుద్ధిఎత్తి అందులో ఉన్నరికాస్తా తాగేశాడు. అది విషం. కొద్ది నిమిషాలలో ప్రైస్ చనిపోయాడు!...

రాబర్ట్ బాయిల్ ప్రయోగాలకు చాలా ప్రాముఖ్యం ఇచ్చాడు. సృష్టికి మూల పదార్థాలు నాలుగో, అయిదో, ఆరో మాత్రమే ఉంటాయనుకోనవసరం లేదన్నాడు. నిప్పు యొక్క ప్రభావం అన్ని వస్తువులపైనా అన్ని పరిస్థితులలోనూ ఒకటిగా వుండదని ఆయన ప్రయోగాల ద్వారా రుజువు చేశాడు. కట్టెను మూసిన కుండలో కాలిస్తే జరిగే మార్పులకూ, మామూలుగా కాలిస్తే జరిగే మార్పులకూ తేడా వస్తుంది. కాల్చినందువల్ల బంగారం తూకం గాని, గుణాలుగాని మారవని రుజువు చేశాడు. బంగారం మూల పదార్థమై వుండవచ్చునన్నాడు. (మూల పదార్థాన్ని ఇతర పదార్థాలనుంచి తయారు చేయటం సాధ్యంకాదు.) బంగారం, రాగి, ఇండి, తగరం, సీసం మొదలైన ఇతర లోహాలతో వేరే మిశ్రమ పదార్థమవుతుందనీ, తిరిగి వాటినుంచి వేరవుతుందనీ ఆయన చూపాడు.

క్రీస్తు 1672 నుంచి 1691లోగా రెండు పుస్తకాలు రాశాడు. ఈ పుస్తకాలలో అనేక విషయాలు ప్రతిపాదించాడు.

గాలి మిశ్రమపదార్థమనీ, అందులో చేరిన వాయువులలో ఒకటి (ప్రాణవాయువు) ఊపిరాడటానికీ, వస్తువులు మండటానికీ పనికొస్తుందనీ అన్నాడు.

రాబర్ట్ బాయిల్ విద్యా విజ్ఞాన శాస్త్రాలకు అభివృద్ధి చేసిన వాడు. ఆయనను గురించి ప్రత్యేకంగా చెప్పాలిదగినదేమంటే ఆయన ప్రతిపాదించిన సిద్ధాంతాలలోగాని, ప్రచురించిన పుస్తకాలలోగాని శేషజం ఏమాత్రంలేదు. విజ్ఞానం అతి క్లిష్టమైనదని ఆయన హెచ్చరించాడు. ఆయన ఏ విధమైన సర్వజ్ఞత్వమూ తనపై వేసుకోలేదు. సత్యాన్వేషణకే ప్రధానంగా భావించాడు. బాయిల్ ఏర్పరచిన పునాదిపై 18వ శతాబ్దంనుంచి రసాయనశాస్త్రం సొప్పగా అభివృద్ధి అయింది ఈ అభివృద్ధిలో శాస్త్ర ప్రయోగాలు జ్ఞానాభివృద్ధికి విశేషంగా తోడ్పడటం జరిగింది. ఈ జ్ఞానంనుండే పారిశ్రామిక విప్లవం సాధ్యమయింది. రసాయన జ్ఞానాభివృద్ధి ఏ ... గిరీ ... తెలుసుకుంటూ

ఈ రోజున

ఫ్యాక్టరీ పొగలతో
నిట్టూర్పు సెగలతో
కడుపు భుగభుగలతో
రోదసీకుహర త
మోరాసి విహరించు
కారు మేఘాలెల్ల
గాండివ రావమై
గర్జించె నీ రోజు—
ప్రళయాగ్ని జ్వాలలై
దావాగ్ని కీలలై
కాలాహి కోరలై
వడగండ్లు ఉల్కలై
వర్షించె నీ రోజు—
కన్నీటి వారిధికి
నెన్నుదుటి నీరధికి
ఉష్ణ రుధిరోదధికి
పూర్ణచంద్ర బింబ
ముదయిం నీరోజు—
అక్రమాల కన్యాయాలకు
దోపిడికి దౌర్జన్యానికి
ధరిత్రిపై తావిక లేదని
చరిత్ర చాటెదీరోజున —
చిమ్మచీకటి కమ్మినగదిలో
వెలిగిందొక విద్యుద్దీపం
యుగయుగములు దాగినసత్యం
జగమంతా గుర్తించింది—
తరతరములు పీల్చినరక్తం
పరపీడన పారంపర్యం
ధనవంతులు చేసినమోసం
జనులంతా గుర్తించారు—
అగ్నిపర్వతం బ్రద్దలుకాగా
ప్రవహించెను లావాప్రవాహం
స్వాతంత్ర్యం సౌభ్రాతృత్వం
సమభావం సహోదరత్వం
సాధించుట పరమావధిగా
కార్మిక కర్షక శ్రామిక జనావళి
పరశురాములు భగీరథులై
చేసారొక అపూర్వశపథం
నయాగరా జలపాతం
వినిపించెను నూతనగీతం
ప్రభాకరుని దివ్యరథం
పట్టిందొక నవ్యపథం.

మత్తే సత్యనారాయణ

బీహారులోని కోసీనదికి అకస్మాత్తుగా వరదలు వచ్చాయి

♦ ♦ ♦

కోటా మహారాజా రాజస్థాన్ రాజప్రముఖ్‌గా ప్రమాణస్వీకారం చేశారు.